తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం　సూర్యపేట　యాద్రాద్రి భువనగిరి

గురువారం
02 అక్టోబర్ 2025

పేజీలు : 8

Follow :

# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి : కలెక్టర్



వార్తా మెయిన్ పేజీలో

## ఘనంగా గ్రామోత్సవం..



**మేళ్లచెరువు (జనంసాక్షి)**
దసరా నవరాత్రుల సందర్భంగా మేళ్లచెరువులోని శ్రీ వనదుర్గ ఆలయంలో కొలువై ఉన్న కనకదుర్గాదేవికి మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి గ్రామోత్సవం మంగళవారం అర్ధరాత్రి వరకు అత్యంత వైభవంగా జరిగింది. వివిధ రకాల పూలతో విద్యుత్తు దీపాల అలంకరణతో ప్రత్యేకంగా తయారుచేసిన వాహనంపై అమ్మవారిని ఉంచి, అంగరంగ వైభవంగా కన్నుల పండుగ లా రథోత్సవ నిర్వహించారు. రకరకాల వేషధారణలతో ఉన్న కళాకారుల నృత్యాలు, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, కొంకపాక సాయి, మేళ్లచెరువు సబ్ ఇన్స్పెక్టర్ పరమేష్, శివాలయం కార్య నిర్వహణ అధికారి నాగేళ్ళ శంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోటయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 1 (జనం సాక్షి):** మండలంలోని జూలూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోటయ్య ఇటీవల మరణించడంతో బుధవారం వారి కుటుంబ సభ్యులకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవ రెడ్డి రూ. 10,000 ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్
# భయంకరమైంది



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సింగిల్ యూస్ ప్లాస్టిక్ భయంకరమైందని గ్రీన్ క్లబ్ ట్రస్టు అధ్యక్షులు ముప్పారపు నరేందర్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల రైస్ మిల్లర్స్ బిల్డింగ్ అసోసియేషన్ వద్ద 15 అడుగుల ప్లాస్టిక్ భూతాన్ని మున్సిపాలిటీ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు దేశంలోని మొట్టమొదటిసారిగా జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ నివారణపై గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రజల్లో అవగాహన కల్పించుటకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లతో భూతాన్ని తయారు చేసి విజయదశమి సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు విజయదశమి నుండి ప్లాస్టిక్ ను తరిమివేస్తామంటూ ప్రతిజ్ఞ చేసి క్లాత్ సంచులు వాడాలన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ను మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్, సహాయ కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, ముప్పారపు నాగేశ్వరరావు, తల్లాడ రామచంద్రయ్య ,తొణుకునూరు మురళీమోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి. గౌసుద్దీన్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి ఎఫెక్ట్
### గ్రామపంచాయతీ చొరవతో
# శుభ్రమైన వీధులు

**జనంసాక్షికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**





**మునగాల, అక్టోబర్ 1(జనంసాక్షి):**
నిన్న జనంసాక్షిలో ప్రచురితమైన " ఇది రోడ్డా ... మురికి కాలవా " అనే శీర్షికతో మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామపంచాయతీ సిబ్బంది బుధవారం వీధులను శుభ్రం చేయించారు. విజయరాఘవపురం గ్రామంలోని ప్రధాన వీధులు బురద, మురికితో నిండిన కారణంగా గ్రామ కార్యదర్శి పర్ణకోల. ఉపేందర్ వెంటనే స్పందించి వీధులను గ్రామపంచాయతీ సిబ్బందిచే శుభ్రం చేయించారు. శుభ్రం చేయించడానికి కారణమైన జనంసాక్షి దినపత్రికకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


ఇది రోడ్డా... మురికి కాలవా!!!

# ప్రభుత్వ పాఠశాలలో చోరీ

○ విలువైన వస్తువుల అపహరణ



**మునగాల, అక్టోబర్ 01 (జనంసాక్షి):**
మండల పరిధిలోని కలకోవ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది. వివరాల్లోకి వెళితే.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలకోవ ప్రధానోపాధ్యాయులు తేజోరామ్ ఇచ్చిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి పాఠశాలలో నాలుగు గదులు, ప్రధానోపాధ్యాయుల గది, స్టాఫ్ రూమ్, సైన్స్ ల్యాబ్ రూమ్, 9వ తరగతి గది రూమ్, తాళాలు పగలగొట్టి పాఠశాలలోని ఆరు బ్యాటరీలు, సౌండ్ సిస్టమ్స్, గ్యాస్ బండను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఆయన తెలిపారు. ఈ విషయంలో పోలీసులకు పిర్యాదు చేశారని, తగు విచారణ చేసి దొంగతనం చేసిన వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలని మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ కి దరఖాస్తు ఇచ్చినట్లు తెలిపారు.



# భీమా జ్యువెలర్స్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం






**ఖమ్మం, అక్టోబరు 1 (జనం సాక్షి)**
జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా భీమా జ్యువెలర్స్ వారి ఖమ్మం వైరా రోడ్ షోరూం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు . ఈ కార్యమానికి ముఖ్య అతిధి గా డాక్టర్ రాజశేఖర్ (డి సి హెచ్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం నిర్జీవ మవుతున్న మనిషికి జీవాన్ని, జీవితాన్ని దానం చేయడం! రక్తదానం చేయండి... మానవత్వాన్ని కాపాడండి అని రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని ,ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చున్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చున్నారు.సుమారు 20 మంది రక్తదానం చేసారు. రక్త దాతలకు డాక్టర్ రాజశేఖర్సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ మెహన్ కృష్ణ , డిప్యూటీ మేనేజర్ గొలుసు లింగ స్వామి, హలీమ్, శివ భీమా జ్యువెలర్స్ సిబ్బంధి పాల్గొన్నారు.

# కేకెసి జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన సిహెచ్ విప్లవ కుమార్ కు సన్మానం : శెట్టి -పసుపులేటి









**ఖమ్మం, అక్టోబరు 1 (జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ అనుబంధ అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ ఎన్నికైన సందర్భం పురస్కరించుకుని స్థానిక మున్నూరు కాపు హాస్టల్ నందు మున్నూరు కాపు రాష్ట్ర- జిల్లా నాయకుల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది.. జివివిఎవ్ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో మున్నూరు కాపు రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పొదిల రవికుమార్, శెట్టి రంగారావు,పసుపులేటి దేవేందర్,కనిశెట్టి నర్సయ్య,కార్పోరేటర్లు చామకూరి వెంకట నారాయణ,రాపర్తి శరత్ మరియు కేదాసు నర్సయ్య మాట్లాడుతూ చిన్న వయసులోనే పెద్ద బాధ్యత రావడం దానికి కారకులైన డిప్యూటీ సిఎమ్ శ్రీ మల్లు బట్టి విక్రమార్క స్థానిక మంత్రులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పువ్వాటల్ల దుర్గా ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియచేస్తూ విప్లవ్ కుమార్ కు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకటనారాయణకు అభినందనలు తెలియచేసి సన్మానం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాసరావు, కర్నాటి సోమయ్య, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, చౌదం నరసింహారావు, మాటేటి రవి, కోనేటి నారాయణ, కాసిన్ని శ్రీనివాసరావు,తిరుమలశెట్టి జయప్రకాశ్,ఆర్ కె నాయుడు, బీరెడ్డి రమేష్, రాము , బ్రహ్మం, జంగిపల్లి ప్రసాద్, సిద్దెల నగేష్ మరియు ఆయా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని ఇంటింటికి పంపిణీ చేయడం అమ్మవారు కల్పించిన అదృష్టమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోత్కూరి సందీప్ అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో గొబ్బిళ్ళ కరుణాకర్, గోవింద్, వీరేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు ప్రసాదాన్ని వార్డులో పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వార్డులో గత 19 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న



అమ్మవారి విగ్రహం మహిమాన్వితమైనదని,ఏది కోరుకుంటే అది జరుగుతుందని తెలిపారు.అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో విగ్రహాదాత ఆమంచి లీలా నగేష్, ఉత్సవ కమిటీ సభ్యులు గొబ్బిళ్ళ కరుణాకర్, గోవింద్, వీరేష్, చీకూరి సాయికుమార్, కూతురు సతీష్, రాజేష్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల, అక్టోబర్ 01(జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సుంకర అజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, కోల ఉపేందర్, తొగరు సీతరాములు, బాలాజీ ప్రదీప్, నాగిరెడ్డి, నర్రా ఇంద్రసేనారెడ్డి, వల్లపురెడ్డి రాంరెడ్డి, ఎల్పీ రామయ్య, నవీన్ రెడ్డి, లఖ్యా నాయక్, గడ్డం లింగయ్య యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయదశమి శమీ పూజకు అన్ని ఏర్పాట్లు పూర్తి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
విజయదశమి సందర్భంగా నేటి సాయంత్రం జరిగే శమీ పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హనుమంత రెడ్డి తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల మండల పరిషత్ కార్యాలయంలో శమీ పూజ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ ల ఏర్పాటుతో పాటు షమీ పూజ నిమిత్తం జమ్మి చెట్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ వేడుకలకు పలువురు రాజకీయ నాయకులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు.క్యూ లైన్ లతో పాటు,మంచినీటి సౌకర్యం, లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, శ్రీసంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు పబ్బా



ప్రకాశరావు, గోపారపు రాజు,మున్సిపల్ సిబ్బంది వేణు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవ నగర సంకీర్తన

**చౌటుప్పల అక్టోబర్ 1(జనం సాక్షి)**
పురపాలికలోని హనుమాన్ నగర్ లో బుధవారం తెల్లవారుజామున శ్రీ భావన ఋషి కళానికేతన్, శ్రీ దుర్గా దీక్ష మాలధారులు నగర సంకీర్తన గావించారు. సమపనోత్సవములో చౌటుప్పలపుర మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్ మాట్లాడుతూ



ఈ శక్తి సమూపార్జనా రాత్రి ఉత్సవాలలో ధార్మిక, ఆధ్యాత్మిక పరిమళాలను పరివ్యాప్తం చేయడం కోసం నగర సంకీర్తన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి హృదిలో, మదిలో ధర్మనిరతి పెంపొందించడానికి ఈ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు దోహదం చేయనని తెలిపారు.ఈ నగర సంకీర్తనములో శ్రీ భావన ఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, ప్రచార కార్యదర్శి పూలజ వెంకటాచారి, సభ్యులు దార హరికుమార్, సీత తిరుమలేష్, గోశిక బాల నరసింహ మరియు గురుస్వామి గోశిక పురుషోత్తం , కర్నాటి శ్రీశైలం, పుష్కర రవీందర్, గుర్రం నరసింహ పిల్లలమర్రి యాదగిరి అందగట్ల ఆనంద్ గోషిక ధనుంజయ్య, గోషిక అంజయ్యతదితరులుజిహనుమాన్ కాలనీ వాసులు గుర్రం వెంకటేశం, భీమిడి మోహన్ రెడ్డి తడక నరసింహ కాసోజు మధు ఎల్లయ్య కాసోజు నరసింహాచారి ఓర్సు రాజు యోగి పాల్గొన్నారు.



# శమీ పూజలో పాల్గొనాలని అదనపు కలెక్టర్ సీతారామరావుకు ఆహ్వానం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
విజయదశమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేటి సాయంత్రం జరిగే శమీ పూజ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ అదనపు కలెక్టర్ సీతారామరావును బుధవారం కలెక్టరేట్ లో కలిసి శ్రీసంతోషిమాత దేవాలయం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, గోపారపు రాజు ఆహ్వాన పత్రిక అందజేశారు.వారి వెంట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వైద్యం అంటే కేవలం చికిత్స కాదు,** అది మనసును మానవత్వంతో తాకే ఒక పవిత్ర సేవ. ఈ సత్యాన్ని ఆచరణలో చూపినవారే సుగుణాల డాక్టరమ్మ డాక్టర్ సుగుణ. ఖరీదైన వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలనే తపనతో, ఆమె తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించారు. "బెస్ట్ కేర్ - బెస్ట్ సర్వీస్" అనేది కేవలం ఒక నినాదం కాదు, ఆమె ఆచరణలో చూపిన ఒక జీవన సత్యం. రోగులకు మందు మాత్రమే కాకుండా అమ్మతనం, ఆప్యాయత, ఆశ ఇచ్చే అరుదైన వైద్యురాలు ఆమె. ప్రతీ తల్లి కన్నీటిని తుడిచి, ఆరోగ్యమే మహాభాగ్యం అని నిరూపించిన ఆమె సేవలు సమాజానికి శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయి. మానవతను పునాదిగా చేసుకున్న వైద్యసేవ త్యాగాన్ని ఆయుధంగా చేసుకున్న ఆచరణ ఇవన్నీ కలిపి ఆమెను ఒక వైద్యురాలిగానే కాకుండా సేవామూర్తిగా నిలబెట్టాయి. రోగిని తల్లివలె కాపాడె సుగుణం ఆమె సొంతం. అమ్మతనమే ఆయుధంగా.. మానవత్వమే పునాదిగా వైద్య సేవలు అందిస్తున్న సేవామూర్తి డాక్టర్ సుగుణ జీవితం భావితర వైద్యులకు స్ఫూర్తిదాయకం.

## అమ్మతనాన్ని కానుకగా ఇచ్చి.. జీవితాల్లో వెలుగులు నింపి..

- ఖరీదైన వైద్యం తక్కువ ధరకు..
- బెస్ట్ కేర్, బెస్ట్ సర్వీసే లక్ష్యం
- ప్రతీ అడుగులోనూ భర్త ప్రోత్సాహం

# సుగుణాల డాక్టరమ్మా..

# హస్తవాసి అదిరెనమ్మా..








**బాల్యం.. విద్యాభ్యాసం :**

డాక్టర్ సుగుణ వి.ఎం బంజరలో తేజావత్ గోగా నాయక్–లక్ష్మీ దంపతులకు జన్మించింది. తండ్రి కానిస్టేబుల్. తన సంతానాన్ని ఉన్నత స్థాయికి చేర్చాలనే బలమైన ఆకాంక్షతో చదువు అనే ఆయుధాన్ని వారికిచ్చాడు. తండ్రి ఆశయాన్ని ఆకలింపు చేసుకున్న సుగుణ కష్టపడి చదివి డాక్టర్‌గా స్థిరపడ్డారు. ఇంటర్ తర్వాత ఎంసెట్‌లో చూపిన అత్యుత్తమ ప్రతిభతో కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్‌లో సీటు సాధించారు. 2005 సంవత్సరంలో వైద్య విద్యను పూర్తి చేశారు.

**భర్త ప్రోత్సాహమే బలం**

వైద్య విద్యను అభ్యసిస్తున్న కాలంలోనే ఖమ్మం నగరానికి చెందిన ధనాల ప్రసాద్ చౌదరి పరిచయం అయ్యాడు. కులాలు వేరైనా, మనసులు మాత్రం ఒక్కటయ్యాయి. పరస్పరం అర్థం చేసుకుని, పెద్దల ఆశీర్వాదంతో వీరిద్దరూ దాంపత్య బంధంలో అడుగుపెట్టారు. పెళ్లి తర్వాత "ఇంట్లో ఉండి పనులు చూసుకోవాలి" అన్న సామాన్య ఆలోచన ఆయనలో ఎప్పుడూ రాలేదు. బదులుగా, భార్య చదువులో రాణించాలనే సంకల్పానికి ధృడమైన అండగా నిలిచాడు. వైద్య విద్యను పూర్తి చేయించేంత వరకు ప్రతీ అడుగులోనూ ఆమెకు తోడ్పడ్డాడు.

మొదటిసారిగా కాంట్రాక్ట్ బేసిస్‌లో చింతకాని పీహెచ్‌సీలో ఉద్యోగం వచ్చినప్పుడు కూడా ధనాల ప్రసాద్ చౌదరి వెన్నుదన్నుగా నిలిచాడు. స్వయంగా వ్యాపారంలో నిమగ్నమవుతూ, భార్య ఉద్యోగం పట్ల శ్రద్ధ చూపేలా ప్రోత్సహించాడు. తరువాత చింతకాని నుండి రేగళ్ల పీహెచ్‌సీకి బదిలీ కావడంతో ఆమె స్వచ్ఛందంగా ఉద్యోగానికి రాజీనామా చేసినా, ఆమెకు లభించిన ప్రజాభిమానమూ, భర్త ఇచ్చిన మద్దతూ జీవితాంతం మధురస్మృతులుగా నిలిచిపోయాయి. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రీతమ్ బీటెక్ విద్యను పూర్తి చేయగా, స్వాతి ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతోంది.

**అమ్మతనాన్ని పంచిన అమృతమూర్తి**

2006 నుండి 2018 వరకు ఖమ్మం నగరంలోని విజయలక్ష్మి హాస్పిటల్‌లో ప్రైవేట్‌గా వైద్య సేవలు అందించిన ఆమె, తన అంకితభావం, కృషి, నైపుణ్యంతో రోగుల ఆదరాభిమానాలు చూరగొన్నారు. ఆ తరువాత అదే ఆసుపత్రిని లీజుకు తీసుకుని స్వతంత్రంగా వైద్యప్రస్థానం ప్రారంభించడం ఆమె వైద్యవృత్తిలో ఒక కొత్త దశ. తన సేవా ప్రస్థానంలో ప్రతీ క్షణం ప్రజలకు అండగా నిలుస్తూ, 2021లో స్వంత భవనంలోకి హాస్పిటల్‌ను మార్చారు. అప్పటి నుండి ఈ ఆసుపత్రి మరింతగా అభివృద్ధి చెందుతూ, దినదిన ప్రవర్ధమానంగా ప్రజలకు సేవలందిస్తోంది.

***ఖమ్మం జిల్లా మాత్రమే కాకుండా, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్* వంటి పరిసర జిల్లాల నుండి కూడా అనేక మంది ఆమె వైద్యసేవల కోసం వస్తుండటం, ఆమె పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనం. పిల్లలు లేని దంపతులకు ఆమె ఒక ఆశాజ్యోతి. ఖరీదైన ఐవీఎఫ్ చికిత్స అందుకోలేని నిరుపేదలకు కేవలం మందుల ద్వారానే అమ్మతనాన్ని ప్రసాదించడం ఆమె వైద్యనైపుణ్యం, దయామూర్తితనం. సుమారు 100 జంటలకు తల్లిదండ్రుల ఆనందాన్ని అందించిన విశిష్ట చరిత్ర ఆమె సొంతం. తన సేవాస్ఫూర్తి, మానవతా దృక్పథం వలనే ఎన్నో కుటుంబాల్లో నవ్వులు, వెలుగులు నింపగలిగారు.**

సుభాన్, ఖమ్మం (జనంసాక్షి)

### సేవ చేయాలనే సంకల్పంతోనే.. : డాక్టర్ సుగుణ ప్రసాద్ చౌదరి



తాను చిన్నతనం నుండి డాక్టర్ కావాలని లక్ష్యంతో, తన తండ్రి అందించిన ప్రోత్సాహంతో కష్టపడి చదువుకున్నాను. వైద్య విద్య అభ్యసిస్తున్న నేపథ్యంలోనే పెళ్లయినప్పటికీ నా భర్త సైతం నా ఆశయానికి అండగా నిలిచారు. వైద్యం ఖరీదైన నేటి కాలంలో తనవంతు ప్రయత్నంగా తక్కువ ఖర్చులో వైద్య సేవలు అందించాలని సంకల్పంతోనే ముందుకు సాగుతున్నాను. ఈ క్రమంలో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురైనప్పటికీ నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో విశ్రమించడం లేదు. నేడు ఎంతోమంది ఇతర జిల్లాల నుండి సైతం నా దగ్గరకు వైద్యానికి వస్తున్నారంటే నాపై వారికి ఉన్న నమ్మకానికి వెలకట్టలేను.

### బెస్ట్ కేర్.. బెస్ట్ సర్వీస్.. ఇదే మా లక్ష్యం : ధనాల ప్రసాద్ చౌదరి, సుగుణ హాస్పిటల్ ఎండి



మేము హాస్పిటల్ నెలకొల్పిన మొదట్లోనే రోగులకు బెస్ట్ కేర్.. బెస్ట్ సర్వీస్ అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఆ విధంగా నేటికీ ఎటువంటి ఇబ్బందులు ఎదురైనప్పటికీ లక్ష్యాన్ని మరువకుండా ముందుకు సాగుతున్నాం. భవిష్యత్తులో వైద్య సేవలను మరింత విస్తృత పరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రజల నమ్మకం, ఆదరాభిమానాలు మాపై ఉన్నంతవరకు వైద్య సేవల విషయంలో మేము ఎక్కడ రాజీపడం.

# సంక్షేమ పథకాలతో పెరిగిన ప్రజాధరణ

## కుటుంబాలలో దసరా అనందాలు వెరవాలి



**కారేపల్లి, ఆక్టోబర్ 01 (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాల అమలుతో ప్రభుత్వానికి ప్రజాధరణ పెరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవారం రాత్రి కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి లో బతుకమ్మ సంబురాలలో పాల్గన్నారు. అనంతరం కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలతో దేవాదాయశాఖ అధికారులతో జాతరపై చర్చిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కలసాకారం చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇండ్ల బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా జరుగుతుండటంతో లబ్ధిదారులు అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజాయోగ పనులైన రహదారులను బీటీ చేయటంపై ప్రత్యేక శ్రద్ద పెట్టినట్లు తెలిపారు. దసరాతో ప్రజల కుటుంబాలలో అనందాలు వెరవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఉసిరి కాయలపల్లిలో బతుకమ్మ సంబురాలలో పాల్గన్ని మహిళలతో ఆడిపాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గుగులోత్ భీముడు, బానోత్ రమేష్, రెడ్డిబోయిన జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలలో స్థానిక ఫోటోగ్రాఫర్లకు అవకాశం ఇవ్వాలి

**కారేపల్లి ఆక్టోబర్01(జనంసాక్షి) :** స్థానిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారం, పోలింగ్ ను వీడియో రికార్డింగ్ కోసం స్థానిక ఫోటో, వీడియో గ్రాఫర్లకు అవకాశం ఇవ్వాలని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య అధికారులను కోరారు. దీనికి సంబంధించి బుధవారం ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, తహసీల్దార్ అనంతుల రమేష్‌లకు వినతిపత్రం అందజేశారు. గత 15 ఏండ్లుగా ప్రభుత్వ అధికారులు స్థానిక ఫోటో, వీడియో గ్రాఫర్లతోనే ఎలక్షన్ కు సంబంధించిన అన్నిరకాల రికార్డింగ్ చేయిస్తున్నారని వినతిలో తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండల వీడియో గాఫర్ల సేవలను వినియోగించుకోని వారికి ఉపాధి మార్గం చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి వై.సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్



**దమ్మపేట అక్టోబర్ 1 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వచ్చిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పార్కలగండిలోని మెచ్చా నాగేశ్వరావు కొబ్బరి తోటలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల సన్నాహక సమావేశం జరుగుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పత్రిక ప్రకటనలో తెలియజేసినారు. ఈ సమావేశానికి అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారు.కావున ఈసమావేశానికి మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని దమ్మపేట మండలం .

## దళితులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

### ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రాంబాబు,రాము

ఆళ్లపల్లి మండలం అక్టోబర్1:(జనం సాక్షి) దళితులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించలేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కండె రాంబాబు, ఉపాధ్యక్షులు దొడ్డి రాము డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూదళితులకు రిజర్వేషన్ కల్పించకపోవడం సర్పంచ్, ఎంపీటీసీ వార్డ్ మెంబర్లకు స్థానాలలో రిజర్వేషన్ కల్పించక పోవడంపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని దళితులను అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యదర్శి శివ,కోశాధికారి ఇందు కుమార్,సమ్మయ్య,నరేష్,వెంకన్న, ముసలయ్య, శ్రీను,శ్రీకాంత్,కోటేష్,నరేందర్,సాయిరాం,సిద్దు,ప్రశాంత్, సాగర్,సమ్మయ్య,సందీప్,నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డు కార్డులు పొందాలి

### భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్



నేరేడుచర్ల (జనంసాక్షి): భవన నిర్మాణ కార్మికు లందరూ వెల్ఫేర్ బోర్డు కార్డులు పొందాలని నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అన్నారు.బుధవారం నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రమాదాల అంచున అందమైన భవనాలు నిర్మాణం చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు.సంక్షేమ బోర్డు ప్రమాద బీమా 10 లక్షలు,సాధారణ మరణ బీమా 2 లక్షలకు పెంచాలన్నారు.ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు లోని నిధులు పక్కదారి మల్లకుండా,కార్మికుల సొమ్ము కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. ప్రభుత్వం కార్మికుల పెండింగ్ క్లెయిమ్ల నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులకు అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలని,60 సంవత్సరాలు దాటిన కార్మికులకు 5 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డు కార్డులు పొంది,రెన్యువల్ లో ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్,కోశాధికారి గుంజ రవీందర్,చిన ఖాజావలి, కోటేశ్వరరావు, షరీఫ్, అజయ్ కుమార్,బిక్షం,సైదా, కరీముల్లా, మట్టయ్య, నాగరాజు,నాగుల్ మీరా, వెంకన్న,శ్రీను,శివ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు లు ఐక్యం గా ముందుకు సాగాలి: ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం, అక్టోబరు 1 (జనం సాక్షి)** మున్నూరు కాపు కులస్తులు మిగతా బీసి కులస్తులను కలుపుకొని ముందుకు సాగాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. బుదవారం సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఆయన నివాసం లో జరిగింది.ఈ సందర్భంగా సంఘం 29,30,31,35,36 డివిజన్ల నూతన కమిటీలను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.అనంతరం కృష్ణ మట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మా ఓట్లు.. మాకే అనే నినాదంతో బీసీ లను కలుపుకొని బీసీ,మున్నూరు కాపు కులస్థుల గెలుపు కు కృషీ చేయాలన్నారు. రాజకీయ పార్టీలు కూడా బీసీ, మున్నూరు కాపు కులస్తులకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. అప్పుడే తమ మద్దతు వారికి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో కొత్తా సీతారాములు, కనకం జనార్దన్, మెంతుల శ్రీశైలం,మలిశెట్టి వెంకటేశ్వర్లు , మూలగుండ్ల శ్రీహరి, పెళ్ళూరి విజయ్ కుమార్, శ్యామ్, యర్రా అప్పారావు, నూనె శశిధర్, మాటే టి రవి,రేణుక, శోభా రాణి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమాత మండపాలవద్ద అన్నదానాలు



**కారేపల్లి, ఆక్టోబర్01(జనంసాక్షి) :** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కారేపల్లి మండలంలోని దుర్గ మాత మండపాల వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాలను కమిటీ సభ్యులు నిర్వహించారు. పేరుపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్, లింగం బంజార గ్రామాలలోని మండపాల వద్ద అన్నదానాలకు జరిగాయి. పేరుపల్లిలో జరిగిన అన్నదానాన్ని కారేపల్లి ఎస్సై సాయిన్ని నవిత, మాజీ వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావులు ప్రారంభించారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో జరిగిని అన్నదానాన్ని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి లు ప్రారంభించారు. అన్నదానానికి పెద్దఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో పెద్దలు పుట్ట నాగేశ్వరరావు, దామళ్ల రామారావు, బోళ్ల రమేష్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, సురభి నర్సింహరావు, చెన్నశెట్టి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కారేపల్లి, ఆక్టోబర్01(జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం రావోజీతండా వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం... పేరుపల్లికి చెందిన సిరికొండ కృష్ణ టీవీఎస్ మోపెడ్‌పై కారేపల్లి నుంచి పేరుపల్లికి వెళ్తున్నాడు. పేరుపల్లి నుండి కారేపల్లికి వస్తున్న కారు రావోజీతండా మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో టీవీఎస్‌పై ప్రయాణిస్తున్న సిరికొండ కృష్ణకు కాలు విరికి ఎముక విడిపోయి తీవ్రగాయాలైనాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సాయిన్ని నవిత బాధితుడి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు సిరికొండ కృష్ణ మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పడమర లోకవరంలో భక్తులకు మహా అన్నదానం

**కల్లూరు అక్టోబర్ 01(జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని పడమరలోకవరం గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బతుకమ్మ వేడుకలు గత 10 రోజులుగా గ్రామ మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు ఉత్సవ నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. 10వ రోజు మహర్నవమి సందర్భంగా అమ్మవారిని మహిషాసుర మర్దిని అలంకరణలో పట్టు వస్త్రములు పూలమాలలు సుగంధ ద్రవ్యములతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు గ్రామస్తులు వివిధ ప్రాంతాలకు చెందిన దాతలు అందించిన విరాళములతో సుమారు రెండువేల మందికి పైగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు పలువురు పుర ప్రముఖులతో భవాని మాల ధరించిన భక్తులతో కలిసి ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ కంపెనీ ప్రతినిధులు సిబ్బంది, పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు అంతా స్వచ్ఛందంగా విరాళాలు అందించడంతోపాటు రాజకీయాలకతీతంగా శ్రీదేవి శరన్నవరాత్రులు బతుకమ్మ వేడుకలలో నిత్యం పాల్గొంటూ గ్రామంలో ఆధ్యాత్మిక భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పురుషులు ,మహిళలు అత్యంత నియమనిష్టలతో 11 రోజులపాటు భవాని మాల దీక్ష స్వీకరించటం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు అమ్మవారికి వివిధ రూపాల్లో అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పలు రకాల పూలతోబతుకమ్మలను సిద్ధం చేసి మహిళలు కోలాటం నృత్యాలు, బతుకమ్మ ఆటపాటలతో సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దసరా పండుగ అనంతరం అక్టోబర్ 4వ తేదీన గ్రామంలోని ప్రజలంతా సమిష్టి భాగస్వామ్యంతో అత్యంత వైభవంగా అమ్మవారి ఊరేగింపు ,నిమజ్జన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతిరోజు నిర్వహిస్తున్న బతుకమ్మ శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో వందలాదిమంది మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటు న్నారని తెలిపారు. అన్నదాన కార్యక్రమం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన భక్తులకు గ్రామస్తులకు పుర ప్రముఖులకు, దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.









## స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్ధంగా ఉండాలి

**మధిర, అక్టోబర్ 1 (జనంసాక్షి):**
రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు ఆయా రిజర్వేషన్లను అనుసరించి పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి పేర్కొన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాలతో జిల్లా పార్టీ సూచనతో బుధవారం మధిర బిజెపి కార్యాలయంలో అందుబాటులో ఉన్న కార్యకర్తలతో చర్చించారు.స్థానిక రిజర్వేషన్లను అనుసరించి అన్ని రకాల పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల మండల కన్వీనర్ గుండా చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు పెరుమాళ్ళపల్లి విజయరాజు, బాడిశ అర్జునరావు, సురోజు కనకాచారి, మోహన్ రావు, ఎలమర్తి వీరబ్రహ్మం, రామ యోగేశ్వరరావు దర్శి అనిల్, దినకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**మర్రిగూడ, అక్టోబర్ 1 (జనంసాక్షి):**
మర్రిగూడ మండలం లోనియరగండ్లపల్లి గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులకు దసరా పండుగ సందర్బంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యం లో నూతన దుస్తులను పంపిని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఆవంచల దామోదర్,పంగ లక్ష్మణ్ , రాష్ట్ర నాయకులు నారోజు కుమారస్వామి చారీ ,పంగ యాదయ్య , అర్జీలపురం శేఖర్ ,సత్తయ్య , పారిశుధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది.





## భారీగా నిలిచిపోయిన వాహనాలు నేషనల్ హైవే పై బైఠాయించి ధర్నా

**అశ్వరావుపేట అక్టోబర్1,(జనంసాక్షి)**
అశ్వారావుపేట నందమూరి నగర్ లో డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులో అన్యాయం చేశారని కాలనీ వాసులు ఆందోళన.





# శ్రీ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**మధిర, అక్టోబర్ 01 (జనంసాక్షి):**
మధిర పట్టణంలోని లడకబజానందు శ్రీదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు, సాయిబాబా దేవాలయం కోశాధికారి శ్రీ కురువెళ్ళ వెంకట పురుషోత్తమ రావు (కృష్ణ) చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు , శ్రీ కొల్లా శ్రీనివాసరావు , శ్రీ చలువాది చిన్న కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొనగా దృశ్శాలువాతో సత్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ సాయిబాబా గుడి వంటశాలను అన్నప్రసాద కార్యక్రమానికి వంటశాల నిమిత్తం ఇచ్చినందుకు సాయిబాబా గుడి నిర్వహణ కమిటీకి, కురువెళ్ళ కృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పెద్ద సంఖ్యల భక్తులు పాల్గొన్నారు.















ఖమ్మం వ్యాపార చరిత్రలో ప్రత్యేక స్థానం కురువెళ్ళ కుటుంబం సొంతం. వ్యాపారమే వృత్తిగా తీసుకున్నప్పటికీ, సమాజసేవనే జీవిత ధర్మంగా మార్చుకున్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకొని, వ్యాపారవేత్తల హక్కుల పరిరక్షణ, వ్యాపార అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేయడంలో వీరి కుటుంబం అగ్రగామిగా నిలిచింది. ఖమ్మంలో తొలి కమీషన్ వ్యాపారం ప్రారంభించి, కొత్త తరహా వాణిజ్యానికి మార్గదర్శకులైన కురువెళ్ళ కుటుంబం, వ్యాపారంలో నైతికత, నిబద్ధత, నమ్మకానికి ప్రతీకగా నిలిచింది.

వ్యాపార రంగంలో విజయపథంలో నడుస్తూనే, సామాజిక సేవలోనూ తమ ముద్రవేసిన ఈ కుటుంబం, అజాతశత్రువులుగా అందరితో సఖ్యతా భావంతో ముందుకు సాగింది. తాత కురువెళ్ళ వెంకటేశ్వరరావు వారసత్వాన్ని కొనసాగిస్తూ నేటి తరానికి సుపరిచితుడైన కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ వ్యాపార, వాణిజ్య, రాజకీయ రంగ ప్రముఖుల మన్ననలు పొందుతున్నారు. ఖమ్మం వ్యాపార రంగంలో ఐదు దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన వీరి సేవలు అజరామరంగా నిలుస్తున్నాయి. ఖమ్మం (జనంసాక్షి)



# అజాతశత్రువు కురువెళ్ల

## వృత్తివ్యాపారం.. ప్రవృత్తి సమాజసేవ

### ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో విడదీయరాని బంధం

### ఖమ్మంలో తొలి కమీషన్ వ్యాపారంలో కురువెళ్ల కుటుంబం





**భద్రాచలంలో గోదావరి పోటెత్తిన సందర్భంలో వరద ముంపు గురైన బాధితులకు 11 లక్షల ఆర్థిక సహాయం చేయడంతో పాటు, ఖమ్మం నగరంలో మున్నేరు వరద బాధితులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించి తన సేవా గుణాన్ని చాటుకున్నారు.**

**ఐదు దశాబ్దాల అనుబంధం.. ఆత్మీయత..**

కురువెళ్ళ కుటుంబం అంటే వ్యాపార, వాణిజ్య, వ్యవసాయ రంగంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల్లో తెలియని వారు ఉండరంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. గత ఐదు దశాబ్దాలుగా ఈ కుటుంబం ఈ రంగంలో పెనవేసుకుపోయింది. 1960 సంవత్సరంలోనే రైతులకు నిజాయితీతో కూడిన సేవలు అందించేందుకు కురువెళ్ళ వెంకటేశ్వరరావు తొలి కమిషన్ వ్యాపారాన్ని ఖమ్మంలో ప్రారంభించారు. నాటినుండి వీరు ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందిస్తూనే ఉన్నారు. రైతుకు ఆపద వచ్చిందంటే మొదట గుర్తించేది కురువెళ్ళ కుటుంబం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మొదటగా రైతులకు పెట్టుబడి పెట్టి పంటలు వచ్చిన తర్వాత రైతుల వద్ద నుండి ఇచ్చిన అప్పును తిరిగి తీసుకోవడం చేసేవారు. దీంతో అటు రైతుకు ఆర్థిక ఇబ్బందులు ఉండేవి కావు. దీనివల్ల వీరికి కమీషన్ రూపంలో ప్రయోజనం చేకూరేది. నేటితరంలో కురువెళ్ల ప్రవీణ్ కుమార్ తన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తూ, జిల్లా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. తనకున్న ఆధునిక ఆలోచనలతో వ్యాపారాన్ని అనేక రంగాల్లో విస్తరించారు. ఆయన ఎక్కడ వ్యాపారం మొదలుపెట్టినా నిజాయితీ, నాణ్యత పెట్టుబడిగా పెడతారు. రియల్ ఎస్టేట్ రంగమైన, ఇతర వ్యాపారాలైన కురువెళ్ళ ప్రవీణ్ ప్రారంభించాడు అంటే ప్రజలు మరో ఆలోచన లేకుండా ప్రోత్సహించేవారు. ఇది ఆయనకు ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం.

**సమాజ సేవలో తనవంతుగా..**

మానవసేవే మాధవసేవ అనే నానుడిని మనసా వాచా కర్మణా నమ్మిన ప్రవీణ్ సమాజ సేవలో ముందుండేవారు. వ్యాపారంలో లాభాలు వచ్చాయి. తను, తన కుటుంబం సంతోషంగా ఉంటే చాలు అనుకునే మనస్తత్వం కాదు. సంపాదనలో కొంత మొత్తాన్ని సమాజ సేవకు వినియోగించాలనే గొప్ప మనసు ఆయన సొంతం. మిత్రుల సహకారంతో మిత్ర ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆయన చేసిన సేవలు ఖమ్మం జిల్లా ప్రజలు ఎప్పటికీ మరువలేరు. చదువుకునే ఉపకార వేతనాలు అందించి ఉన్నత చదువులకు ప్రోత్సహించేవాడు. ఎంతోమంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి వారి స్వయం ఉపాధికి బాటలు వేశారు. దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ, విద్యార్థులకు సైకిల్ అందజేయడం, నోటు పుస్తకాల పంపిణీ, ప్రజలకు వైద్య శిబిరాలు నిర్వహించడం, విద్యాసంస్థల్లో విద్యార్థులకు సురక్షిత మంచినీటిని అందించాలని సహృదయంతో వాటర్ ప్లాంట్ల ఏర్పాటు చేయడం ఆయన సేవానిరతికి నిదర్శనం. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటేమిటి రోటరీ క్లబ్ ద్వారా ఎంతోమందికి కృత్రిమ అవయవాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. వ్యాపారిగా స్వార్థం చూసుకోకుండా తనకు ఇంత ఇచ్చిన ఖమ్మానికి ఏదో చేయాలనే సంకల్పంతో కొనసాగిస్తున్న సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి.

**సేవా మూర్తికి దక్కిన గౌరవం**

జిల్లాలో వేలాదిమంది ప్రజల హృదయాలను గెలుచుకొని సేవలందిస్తున్న కురువెల్ల ప్రవీణ్ కుమార్ రోటరీ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి, మిత్ర ఫౌండేషన్ ఇలా అనేక సామాజిక సేవ సంస్థల్లో విశిష్ట గౌరవం పొందారు. అనేక హోదాల్లో పనిచేసి అందించిన సేవలు కోకొల్లలు. రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా, జూబ్లీ క్లబ్ సహాయ కార్యదర్శిగా, రోటరాక్టు గవర్నర్‌గా పనిచేశారు. ప్రవీణ్ సేవలను గుర్తించిన ప్రభుత్వం పలుమార్లు ప్రత్యేకంగా అభినందించింది.

ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఈయన ప్రస్థానం అందరికీ ఆదర్శం. 1998లో ధాన్యం శాఖ కార్యదర్శిగా, 12 సంవత్సరాలు కార్యవర్గ సభ్యుడిగా, కోశాధికారిగా, వైస్ ప్రెసిడెంట్‌గా ఇలా 25 ఏళ్లుగా సేవలందిస్తున్నాడు. ప్రస్తుతం తన సేవలను వ్యాపార రంగంలో మరింత విస్తృతపరిచి వ్యాపారులకు అండగా ఉండేందుకు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా పోటీ పడుతున్నారు. రెండుసార్లు ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా పనిచేసిన గొడవర్తి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా కురువెల్ల కాంతారావు, సహాయ కార్యదర్శిగా బాదే రవికుమార్, కోశాధికారిగా తూముల నరసింహారావుతో కలిసి ప్యానల్‌గా ఏర్పడి చాంబర్ ఎన్నికల బరిలో నిలుస్తున్నారు.

**ఖమ్మం వ్యాపారుల గౌరవం చాంబర్ ఆఫ్ కామర్స్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్**



ఖమ్మం వ్యాపారస్తుల గౌరవానికి ప్రతీకగా చాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుంది. ఈ గౌరవాన్ని మరింత రెట్టింపు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా. అన్నిపార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగివున్నాయి. ఛాంబర్‌ను బలోపేతం చేసి మహోన్నత శక్తిగా నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తా. వ్యాపారులు తన ప్యానల్‌ను ఆదరించి ఆశీర్వదిస్తే ప్రతి వ్యాపారి కష్టసుఖాల్లో అండగా ఉంటూ ముందుకు సాగుతాం.